జూనియర్ ఇంటర్ - ఎకనామిక్స్

స్థూల ఆర్థికాంశాలు, ద్రవ్యం, బ్యాంకింగ్



కె. జనార్దన్ రెడ్డి
చైర్మన్, రాయల్ విద్యా సంస్థలు,
హైదరాబాద్

2 Marks Questions

7. **Invisible Items - అదృశ్యాంశాలు**

A. Invisible Items covers all kinds of service in Exports & Imports. Invisible items do not have a physical form. Therefore commodities are not included. They include items such as travel changes, freight charges, insurance, brokerage, commission etc.

అదృశ్యాంశాలకు భౌతిక రూపం ఉండదు. కాబట్టి వస్తువులు అదృశ్యాంశాల్లో కలవవు. రవాణా చార్జీలు, బీమా చెల్లింపులు, బ్రోకరేజి, కమిషన్లు మొదలైన అంశాలు అదృశ్యాంశాల కిందికి వస్తాయి.

8. **Balance of Payments - వ్యాపార చెల్లింపుల శేషం**

A. Balance of payment is the systematic record of all economic transactions between the residence of the country with the rest of the world. In the balance of payments the value of invisible items (services transport, insurance charges etc.) will be added.

Balance of payments = Value of visible and invisible exports - Value of visible and invisible imports.

దృశ్యాంశాలు, అదృశ్యాంశాలు దిగుమతి విలువ, ఆ రెండింటి ఎగుమతి విలువకు మధ్య తేడాను వ్యాపార చెల్లింపుల శేషం అంటారు. ఆ విధంగా వ్యాపార చెల్లింపుల శేషంలో వ్యాపార శేషం కూడా ఒక భాగమే. దృశ్యాంశాలు, అదృశ్యాంశాల విలువల శేషాల మొత్త మే వ్యాపార చెల్లింపుల శేషం.

9. **Effective Demand - సార్థక డిమాండ్**

A. The concept of effective demand is key to the keynlsian theory of employment. Effective demand is determined at the point at which aggregate demand price equals to aggregate supply price. The point at which aggregate demand curve and aggregate supply curve intersects each other denotes effective demand were the level of employment is full employment.

సమిష్టి సప్లయ్ ధరతో సమానమయ్యే సమిష్టి డిమాండు ధర సార్థక డిమాండు అవు తుంది. ప్రతి స్థాయి సమిష్టి డిమాండు, సార్థక డిమాండు కాదు. సమిష్టి సప్లయ్‌తో సమి ష్టి డిమాండు సమానమైనప్పుడు మాత్రమే సమతౌల్యం ఏర్పడుతుంది. సమతౌల్య స్థితి లోని సమిష్టి డిమాండే సార్థక డిమాండు.

10. **Dumping - డంపింగ్**

A. When a country sells its products at a higher prices in the local markets to its people and at lower prices in the other countries it is called as dumping.

Eg: Japan dumped her textile products and automobiles in U.S.A.

ఒక దేశీయ ఉత్పత్తి ఐన వస్తువులను ఎక్కువ ధరకు స్వదేశంలో అమ్మి విదేశీ మార్కెట్లలో అదే వస్తువును తక్కువ ధరకు అమ్మినట్లయితే డంపింగ్ అంటారు.

ఉదా: జపాన్ తన వస్త్ర ఉత్పత్తిని, ఆటోమొబైల్స్‌ని అమెరికాలో డంప్ చేసింది.

11. **Barter System - బార్టర్ పద్ధతి**

A. The exchange of goods for goods is known as Barter System. It exist in the old and days as there is no medium of exchange. Exchange of goods was possible under the barter system because of less number of wants of people.

ఒక వస్తువును మరొక వస్తువుతో మార్చుకునే పద్ధతినే బార్టర్ పద్ధతి అంటారు. ద్రవ్యం అమలులో లేని కాలంలో ఈ పద్ధతి అమల్లో ఉంది.

12. **Liquidity - ద్రవ్యత్వం**

A. The ability of an asset to be converted into money is termed as liquidity. Liquidity is also the ease with which such conversion takes place.

నగదులోకి మార్చుకోవడానికి ఒక ఆస్తికి ఉన్న సామర్థ్యం. ఒక వ్యక్తి తన దగ్గర ఉన్న ద్రవ్యాన్ని నగదు రూపంలో ఉంచుకోవడాన్ని ద్రవ్యత్వం అని అంటారు.

13. **Credit Money - పరపతి ద్రవ్యం**

A. This is also called bank money. This is created by commercial banks. This refers to the bank deposits that are repayable on demand and which can be transferred from one individual to the other through cheques.

దీన్నే బ్యాంక్ మనీ అంటారు. ప్రాథమిక డిపాజిట్ల నుంచి వాణిజ్య బ్యాంకులు సృష్టించే బ్యాంకు డిపాజిట్లను పరపతి ద్రవ్యం అంటారు. ఈ పరపతి ద్రవ్యం ఒక ఖాతాదారుని నుంచి మరొక ఖాతాదారుని ఖాతాలోకి చెక్కుల ద్వారా జమ చేస్తారు.

14. **Over Draft - ఓవర్ డ్రాఫ్ట్**

A. This is a facility allowed by the bank to the current account holders. They are allowed to withdraw money, with or without security, in excess of the balance available in their account, up to a limit. Interest is charged on the amount of actual withdrawal.

వాణిజ్య బ్యాంకులు తమ కరంటు డిపాజిట్ ఖాతాదార్లకు కల్పించిన సౌకర్యం. ఈ సౌకర్యం వల్ల వారు తమ ఖాతాల్లో నిల్వ ఉన్న మొత్తానికంటే కొంత అధిక మొత్తాన్ని పరిమితికి లోబడి డ్రా చేసుకోవచ్చు. ఇది బ్యాంకులు చెల్లించే రుణాల్లో ఒక రకం.

15. **Clearance House - క్లియరెన్సు హౌస్**

A. Since all the commercial banks maintain deposit account with the Central Bank or Reserve Bank of India, it clears all cheques to settle the inter-bank transactions by making appropriate entries in the accounts of the commercial banks. This is called Clearing House.

వ్యాపార అవసరాల నిమిత్తం బ్యాంకు ఖాతాదార్లు చెక్కుల ద్వారా చెల్లింపులు చేస్తుంటా రు. వేర్వేరు ఖాతాదారులకు వేర్వేరు బ్యాంకుల్లో ఖాతాలు ఉండటం వల్ల వివిధ బ్యాంకుల మీద ఈ చెక్కులు జారీ అవుతూ ఉంటాయి.

16. **Inflation Rate - ద్రవ్యోల్బణం రేటు**

A. Inflation is expressed as a percentage change in the price index number (PIN) over a period of one year. It is calculated as follows:

Rate of Inflation =

$$\frac{PIN_t - PIN_{t-I}}{PIN_t} \times 100$$

సంవత్సర కాలంలో ధరల సూచీ సంఖ్య (price index number)లో వచ్చిన మార్పు శాతంగా ద్రవ్యోల్బణాన్ని వ్యక్తీకరిస్తారు. దాన్నే ద్రవ్యోల్బణ రేటు అంటారు. దీన్ని ఈ విధంగా లెక్కిస్తారు.

ద్రవ్యోల్బణ రేటు =

$$\frac{PIN_t - PIN_{t-I}}{PIN_t} \times 100$$

17. **Demand-Pull Inflation - డిమాండు ప్రేరిత ద్రవ్యోల్బణం**

A. Inflation, caused by the increase in the aggregate demand for commodities over aggregate supply is called demand-pull inflation. Aggregate demand increases due to increase in the income level of the people, caused by increased public spending and economic development.

సమిష్టి సప్లయ్‌కి మించిన సమిష్టి డిమాండు ఏర్పడిన కారణంగా ఏర్పడిన ద్రవ్యోల్బణా న్ని డిమాండు ప్రేరిత ద్రవ్యోల్బణంగా వర్ణిస్తారు. ఆర్థికాభివృద్ధి ఫలితంగా లేదా ప్రభుత్వ వ్యయం పెరిగినందువల్ల ప్రజల ఆదాయ స్థాయి పెరిగి సమిష్టి డిమాండు పెరుగు తుంది.

18. **Cost-Push Inflation -**

వ్యయప్రేరిత ద్రవ్యోల్బణం

A. Prices of the commodities may increase due to the increase in the cost of production. Inflation caused by the rise in cost of production is called cost-push inflation. Cost of production may rise due to the increase in wages forced by the trade unions or government. Increase in the rent, interest rates or prices of raw materials etc also results in crease in the cost of production.

ఉత్పత్తి వ్యయం పెరిగిన కారణంగా వస్తువుల ధరలు పెరగవచ్చు. ఆ విధంగా ఉత్పత్తి వ్యయం పెరుగుదల వల్ల ఏర్పడిన ద్రవ్యోల్బణాన్ని వ్యయప్రేరిత ద్రవ్యోల్బణం అంటారు. కార్మిక సంఘాల ఒత్తిడిపై శ్రామికుల వేతనాల్లో పెరుగుదల ఏర్పడినప్పుడు ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. అదే విధంగా భాటకం, వడ్డీరేటు, ముడిసరుకు ధరలు పెరగడం వల్ల కూడా ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది.

19. **Hyper Inflation**

- అతి ద్రవ్యోల్బణం

A. If the inflation rate exceeds 10 per cent, galloping inflation occurs. It may also be called hyper inflation. It is the extreme form of inflation and the rate of inflation may go upto 100 per cent or evern more. This is highly dangerous and totally upsets the economies. This occurred in Germany, Russia and Hungary.

ద్రవ్యోల్బణం రేటు 10 శాతం దాటితే దూకుతున్న ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది. దీన్ని అతి ద్రవ్యోల్బణం అని కూడా అంటారు. ఇది ద్రవ్యోల్బణం విపరీత రూపం. ఈ స్థితిలో ద్రవ్యోల్బణం రేటు 100 శాతం చేరొచ్చు. దాన్ని దాటవచ్చు. జర్మనీ, రష్యా, హంగేరి దేశాల్లో ఈ రకమైన ద్రవ్యోల్బణం ఏర్పడింది.

5 Marks Questions

12. Explain various kinds of Deposits accepted by Commercial Banks?
వాణిజ్య బ్యాంకులు స్వీకరించే వివిధ రకాల డిపాజిట్లను వివరించండి?
13. Explain different types of Loans advanced by Commercial Banks?
వాణిజ్య బ్యాంకులు చెల్లించే వివిధ రకాల రుణాలు, అడ్వాన్సులను వివరించండి?